ong-5_ong-5.qxd 10/3/2026 11:11 PM Page 1



## 25 కౌంటర్ల ద్వారా రా రైస్, సబ్సిడీ ఉల్లిపాయలు విక్రయాలు

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త




ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రకాశం జిల్లాలో ప్రజల సౌకర్యార్థం 25 ప్రత్యేక రైస్ కౌంటర్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కౌంటర్ల ద్వారా బీపీటీ స్టీమ్ రైస్ కిలో రూ.52, బీపీటీ రా రైస్ కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,840 మంది వినియోగదారులకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున మొత్తం 622.66 క్వింటాళ్ల బియ్యాన్ని మార్కెట్ ఇంటర్వెన్షన్‌లో భాగంగా విక్రయించినట్లు తెలిపారు. బియ్యం ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 4 నుంచి ఒంగోలు పట్టణంలోని మూడు రైతు బజార్లతోపాటు కందుకూరు పట్టణంలోని రైతు బజారులో నాణ్యమైన ఉల్లిపాయలను బహిరంగ మార్కెట్ ధర కంటే తక్కువకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారు. వినియోగదారులకు కిలో ఉల్లిపాయలను రూ.35 చొప్పున పంపిణీ చేయనున్నారు. ధరల నియంత్రణతోపాటు వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన నిత్యావసర సరుకులను అందించేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ చర్యలను కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# ఇక రిజర్వేషన్లే తరువాయి..స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రకాశం, మార్కాపురం జిల్లాల పరిధిలో మొత్తం 923 గ్రామ పంచాయతీలు, 648 ఎంపీటీసీ, 48 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ప్రకాశం జిల్లాలో మొత్తం 518 పంచాయతీలు ఉండగా కొండపి పంచాయతీ పాలకవర్గానికి ఇంకా గడువు ఉండటంతో మిగిలిన 517 పంచాయతీలకు, మార్కాపురం జిల్లాలోని 406 గ్రామ పంచాయతీలకు ఎన్నికల ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితాలను ప్రచురించారు. ఒంగోలు నగరపాలక సంస్థలో విలీనం అంశంపై సర్వేరెడ్డిపాలెం, మంగమూరు గ్రామాలకు సంబంధించిన కేసు కోర్టులో ఉండటంతో వాటిపై స్పష్టత రావాల్సి ఉంది. ఆరు వారాల్లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేయడంతో త్వరలోనే ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులు ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ప్రభుత్వం నుంచి రిజర్వేషన్లకు సంబంధించిన




మార్గదర్శకాలు అందిన వెంటనే జిల్లా స్థాయిలో ప్రక్రియను పూర్తి చేసి కలెక్టర్ ఆమోదం తీసుకోనున్నారు. పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం సుమారు 9 వేల టన్నుల బ్యాలెట్ పేపర్ ఒంగోలుకు చేరినట్లు అధికారులు తెలిపారు. గ్రామ పంచాయతీల వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలను కూడా సిద్ధం చేస్తున్నారు. తెలంగాణలోని సూర్యాపేట నుంచి ఇటీవల 1,410 బ్యాలెట్ పెట్టెలు, భువనగిరి నుంచి మరో 1,500 పెట్టెలు ఒంగోలుకు తరలించారు. ఒంగోలులోని పాత జడ్పీ కార్యాలయంతోపాటు వివిధ మండల పరిషత్ కార్యాలయాల్లో నిల్వ ఉన్న బ్యాలెట్ పెట్టెల వివరాలను అధికారులు సేకరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,208 బ్యాలెట్ పెట్టెలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో వినియోగానికి అనువుగా ఉన్న పెట్టెలను గుర్తించడంతో పాటు మరమ్మతులు అవసరమైన వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు కొత్తగా ఏర్పాటైన జడ్పీలుగానే ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లపై కూడా అధికారిక స్థాయిలో కసరత్తు కొనసాగుతోంది. ఎంపీటీసీ స్థానాల విషయానికి వస్తే ప్రకాశం జిల్లాలో 373, మార్కాపురం జిల్లాలో 275 స్థానాలు ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో ఎంపీటీసీ ఎన్నికలకు 1,353 పోలింగ్ కేంద్రాలు, 10,69,908 మంది ఓటర్లు ఉండగా, మార్కాపురం జిల్లాలో 992 పోలింగ్ కేంద్రాలు, 7,55,731 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది, సామగ్రి, బ్యాలెట్ పెట్టెలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు.

## స్థానిక ఎన్నికల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సాధించాలని యంత్రాంగాన్ని ఆదేశించిన కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త



స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి అంశాన్ని ముందస్తుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ప్రకాశం భవన్‌లో జిల్లాస్థాయి అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికల ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలను ఇప్పటి నుంచే వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించినందున తమకు కేటాయించిన మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, ఫర్నిచర్, వెలుతురు వంటి సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో 27 జడ్పీటీసీ, 373 ఎంపీటీసీ, 517 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, సామగ్రి, రవాణా తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నుంచి రావాల్సిన సామగ్రి ఇప్పటికే జిల్లాకు చేరినందున, స్థానికంగా సమకూర్చుకోవాల్సిన మిగిలిన సామగ్రి జాబితాను సిద్ధం చేసి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎలాంటి చివరి నిమిషం సమస్యలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఏర్పాట్లపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో పి.వెంకటరమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీఓ అనుపమ, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## అమ్మో జ్వరం.. కిక్కిరిసి పోతున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు

ఒంగోలు, ప్రభాతవార్త



సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు, అధ్వాన్న పారిశుధ్యం, దోమల విజృంభన తదితరలతో జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. దగ్గు, జలుబు, తదితరాలతో ఆసుపత్రులకు వెళ్తున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఆక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతుండగా ఇదే అదునుగా కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు నిర్ధారణ పరీక్షల పేరుతో బాధితుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. డెంగీ పాజిటివ్ కేసుల పేరిట కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో యథేచ్ఛగా దోపిడి సాగుతుంది. ప్లేట్‌లెట్స్ తగ్గాయని చెప్తూ సింగిల్ డోనర్ ప్లేట్స్ అవసరమని చెప్తూ వాటిని ఎక్కించేందుకు యూనిట్‌కు రూ.12వేలు వసూళ్లు చేస్తున్నారు. బాధితుడిని ఐసీయూలో ఉంచినందుకు, మందుల ఖర్చులకు ఇలా సగటున డిశ్చార్జి అయ్యే నాటికి లక్ష చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ప్రైవేటు ఆసుపత్రుల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు చేయకూడదు. రాపిడ్ పరీక్ష చేసినా ఫలితం డెంగీ అని నిర్ధారించకూడదు. ఎలిసా పీసీ సర్వజన వైద్యశాలకు పంపాలి. అక్కడ నిర్ధారించిన తరువాతే చికిత్స అందించాలి. కానీ ప్రైవేటు ఆసుపత్రులు ఇవేమి సక్రమంగా పాటించడం లేదు. జిల్లాలో వైరల్ జ్వరాలు కూడా విజృంభిస్తున్నాయి. కొన్ని సర్కారు వైద్యశాలల్లో ఒక్కో పడకపై ఇద్దరేసి చికిత్స పొందుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒక వైపు ఎండలు, ఉక్కపోత, మరో వైపు వర్షాలు కురుస్తున్నా మిశ్రమ వాతావరణం కారణంగా వైరల్ జ్వరాల సమస్య పెరిగినట్లు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారులు అంటున్నారు. ఒళ్లు భాగా వేడెక్కడం, దగ్గు, జలుబు, తీవ్రమైన ఒంటి నొప్పులు వంటి లక్షణాలపై బాధితులు ఆసుపత్రులకు వస్తున్నారు. సాధారణ రోగులతో పోలిస్తే ప్రస్తుతం జ్వరం కేసులు 20శాతం పెరిగినట్లు వైద్యులు చెప్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో బయట మందులు కొనాల్సి వస్తుందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వాసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జనవాణిలో వినతికి పవన్‌కళ్యాణ్ స్పందన రూ. 40 వేల ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేత

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

ఒంగోలు నగరంలోని బలరాం కాలనీకి చెందిన నాగరాజు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి హాజరై తనకు ట్రైసైకిల్ ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. తన అవసరాలను వివరించి, జీవనోపాధి మరియు రోజువారీ పనులకు ఉపయోగపడేలా ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ అందించాలని ఆయన కోరారు. నాగరాజు అందజేసిన వినతిపత్రాన్ని పరిశీలించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పందించి, అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టి, సుమారు రూ.40 వేల విలువైన ఎలక్ట్రిక్ ట్రైసైకిల్‌ను సిద్ధం చేశారు. ఈ మేరకు ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ శుక్రవారం నాగరాజుకు ఎలక్ట్రిక్ ట్రైసైకిల్‌ను అందజేశారు. తన సమస్యను జనవాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అనంతరం స్పందించి ట్రైసైకిల్ అందించినందుకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వ, పార్టీ స్థాయిలో అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేలా చర్యలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# కరువు కోరల్లో గ్రామీణ పేదలు..!

- పనుల్లేక.. పంటల్లేక.. పూట గడవని బతుకులు
- ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి
- ప్రతి పేద కుటుంబానికి రూ.10 వేల కరువు భత్యం ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్

ఒంగోలు, ప్రభాతవార్త

ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు వ్యవసాయ పనుల్లేక కూలీలకు ఉపాధి కరువు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుల బతుకులు భారంగా మారాయి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో గ్రామీణ పేదలకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విమర్శించారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకానికి రూ.2 లక్షల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించి, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, పేదల ఉపాధిని దెబ్బతీస్తున్న విబి గ్రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, పంటలు లేక వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కరువు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని తక్షణమే రూ.2 లక్షల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించి, కూలీలకు పనులు కల్పించాలని కోరారు. బికెఎంయూ జిల్లా నాయకులు దాసరి అంజయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సరైన వ్యవసాయ పనులు లేకుండానే గడిచిపోయిందని తెలిపారు. ఇప్పటికీ తగిన వర్షాలు కురవకపోవడంతో రబీ సీజన్‌లోనూ పంటలు సాగు చేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు పండకపోతే వ్యవసాయంపై ఆధారపడిన కూలీల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నెరుసుల వెంకటేశ్వర్లు




మాట్లాడుతూ కరువు పనులు లేకపోవడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం పేదల జీవనాన్ని మరింత దుర్భరం చేసిందన్నారు. ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి రూ.10 వేల కరువు భత్యం అందించాలని, మూడు నెలల పాటు నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కేజీ మస్తాన్, కంకణాల వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, ఈదర సుబ్బారావు, గద్దల రవి, సీహెచ్ ఆదినారాయణ, ప్రభాకర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ వెస్ట్ ప్రమాదంపై వీడని అనుమానాలు..!

- మామూళ్ల మత్తులో జోగుతున్న సేఫ్టీ అధికారులు
- క్వారీలో సీసీ కెమెరాలు లేవా !
- మీడియాను, కార్మిక సంఘాలను ఎందుకు అనుమతించలేదు

చీమకుర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



క్వారీ యజమానులు కాసుల వేటలో కార్మికుల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు చెప్పి, హెచ్చరించాల్సిన మైనింగ్ సేఫ్టీ అధికారులు మామూళ్ల మత్తులో మొద్దు నిద్ర పోతున్నారు. మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీలో హైవాల్ కుప్పకూలి పెను ప్రమాదం జరిగి మూడు రోజులు అవుతున్నా పలు సందేహాలకు సమాధానం లభించడం లేదు. సరి కదా ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. పోలీసులు వచ్చి ప్రాథమికంగా విచారణ చేసి ప్రాణ నష్టం ఏమి జరగలేదని ప్రకటించడం అందరిలో సంతోషాన్ని కలిగించింది. ప్రమాదంలో యంత్రాలు మాత్రమే పూడిపోయాయా, లేక కార్మికుల ఎవరైనా అందులో చిక్కుకుపోయారా అనే విషయంలో ఇంతవరకు స్పష్టత




రాలేదు. ఇదే క్వారీలో పదేపదే ప్రమాదాలు జరుగుతూ ఉంటే మైనింగ్ సేఫ్టీ అధికారులు ఏం చర్యలు తీసుకున్నారు అనే ప్రశ్నలు చెలరేగుతున్నాయి. పరిశీలనకు వెళ్లాలని అక్కడికి చేరుకున్న కార్మిక సంఘ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులను క్వారీ మేనేజ్మెంట్ లోపలికి అడుగుపెట్టనీయలేదు. దీంతో ఈ ప్రమాదంపై మరిన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మిడవెస్ట్ క్వారీలో గత ఏడాదిలో రెండు సార్లు ప్రమాదాలు జరిగాయి. ఈ నెల 1న ఈ క్వారీలో సుమారు 70 అడుగుల ఎత్తులో ఉన్న హైవాల్ జారిపడి రాళ్లు, మట్టి పెద్ద ఎత్తున మట్టి దెబ్బలా మారింది. సాయంత్రం నాలుగున్నర నుంచి ఐదు గంటల సమయంలో ఈ ప్రమాదం జరగగా, ఎవరు ఇందులో చిక్కుకొని మరణించలేదని, గాయపడలేదని క్వారీ యజమాన్యం పోలీసులు సాయంతో చెప్పారు. చిన్న చిన్న దుకాణాలలోనే సీసీ కెమెరాలు అమర్చుకొని వ్యాపారం చేస్తుంటారు. మరి మిడ్ వెస్ట్ క్వారీలో సీసీ కెమెరాలు యాజమాన్యం ఎందుకు అమర్చలేదు, ఉంటే ప్రమాదం జరిగే సమయంలో ఉన్న సిసి ఫుటేజ్ ని బయట ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆరోజు ఉదయం షిఫ్టో మొత్తం 72 మంది కార్మికులు ఉన్నారని మేనేజ్మెంట్ చెబుతోంది. పోలీసులు ఆ హాజరు పట్టిని తీసుకొని వరుసగా పేర్లు చదువుతూ ఉంటే కార్మికులు చేతులెత్తుతూ కనిపించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, పేరు పిలిచినప్పుడు ఆ కార్మికుడి ఐడి కార్డును మాత్రం తనిఖీ చేయకుండానే వదిలేశారు. ఈ ప్రమాదాన్ని పరిశీలించడానికి శుక్రవారం సిఐటియు నాయకులు కాలం సుబ్బారావు ఆధ్వర్యంలో పలువురు అక్కడికి చేరుకున్నారు. మేనేజ్మెంట్ వారిని లోనికి అనుమతించలేదు. దీంతో వారు క్వారీ గేటు బయట ఒక గంట పాటు ఆందోళనకు దిగారు. ఈ క్వారీలో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేసారని, కార్మికుల ప్రాణాలను ఏమాత్రం లెక్కచేయకుండా తవ్వకాలు చేస్తున్నారంటూ కాలం సుబ్బారావు విమర్శించారు. ఈ క్వారీ లో జరిగిన ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని వారి డిమాండ్ చేశారు. గ్రానైట్ గనులలో భద్రతా ప్రమాణాలను పూర్తిగా గాలికి వదిలేస్తుండగా, ఏమాత్రం పట్టించుకోని మైనింగ్ సేఫ్టీ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొద్దిసేపటి తర్వాత వారి వద్ద వారి వద్ద ఉన్న సెల్ఫోన్లను తీసుకొని సంఘటనా స్థలానికి అనుమతించారు. ఆ తర్వాత న్యూస్ కవర్ చేయడానికి లోపలికి వెళ్లాలంటూ కొంతమంది మీడియా అక్కడికి వెళ్ళగా వారిని క్వారీ వారు అనుమతించలేదు. ఇదే ప్రాంతంలో హంస గ్రానైట్స్ లో పుష్కరకాలం క్రితం గ్రానైట్ హైవాల్ కుప్పకూలి 13 మంది పైగా మరణించారు. ప్రతి ఏడాది గ్రానైట్ గనులలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నప్పటికీ సేఫ్టీ అధికారులు తీసుకుంటున్న చర్యలు దాదాపు శూన్యంగా చెప్పవచ్చు. ఈ ప్రమాదంలో ఏదో దాస్తున్నారని అపోహ స్థానికులలో నెలకొంది. రెవెన్యూ, పోలీస్, గనుల శాఖ లు సంయుక్తంగా ఈ క్వారీలో జరిగిన ప్రమాదం పై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి ప్రజలు, కార్మికులలో సందేహాలు తొలగేలా చేయాలని పలువురు కోరుతున్నారు.



## ప్రకాశంలో ఈవీ, డ్రోన్ టెక్నాలజీపై ఉచిత శిక్షణ

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

జిల్లాలో యువతకు భవిష్యత్ సాంకేతిక రంగాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో ఎలక్ట్రిక్ వెహికల్, డ్రోన్ టెక్నాలజీలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్, ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 8న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈవీ, డ్రోన్ రంగాల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. శిక్షణలో ఈవీ, డ్రోన్ వ్యవస్థల ప్రాథమిక డిజైన్, నిర్వహణ, డ్రోన్ ఆపరేషన్స్,ట్రబుల్షూటింగ్, డయాగ్నస్టిక్స్ తదితర అంశాలతో పాటు పరిశ్రమ ఆధారిత ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. గరిష్ఠంగా నాలుగు నెలలపాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఐటీఐ, డిప్లొమా విద్యార్థులు, చదువు మధ్యలో నిలిపివేసిన యువత, మహిళలు, నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణకు అర్హులని వెల్లడించారు. శిక్షణ వేదికగా ఒంగోలులోని ప్రభుత్వ ఐటీఐ బాయ్స్ ప్రాంగణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఎంపిక చేశారు. ఈవీ, డ్రోన్ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణాత్మకంగా నేర్చుకునే ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ కోరారు.

## ఒంగోలులో పట్టపగలే రెండు ఇళ్లలో చోరీ

ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త



ఒంగోలు నగరంలోని కమ్మపాలెంలో గుర్తుతెలియని దుండగులు పట్టపగలే రెండు తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఒంగోలు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కమ్మపాలెంలోని అమృత వాటర్ బజార్ సమీపంలోని అమృతలక్ష్మి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న స్వర్ణ మస్తానమ్మ ఇంటికి తాళం వేసి ఉదయం విధులకు వెళ్లారు. సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకునేసరికి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంట్లోని ఇనుప బీరువాను తెరిచేందుకు దుండగులు ప్రయత్నించినప్పటికీ అది పూర్తిగా తెరుచుకోకపోవడంతో అందులో ఉన్న బంగారు ఆభరణాలు చోరీకి గురికాకుండా మిగిలాయి. ఇదే ప్రాంతంలోని దినాలబావి సమీపంలో నివాసం ఉంటున్న నున్న అంకమ్మ ఇంట్లోనూ దుండగులు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. ఆమె ఇంటి నుంచి ఒక బంగారు ఉంగరం, రూ.10 వేల నగదును అపహరించినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిన బాధితులు సాయంత్రం సుమారు 7.30 గంటలకు తిరిగి వచ్చేసరికి చోరీలు జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలాలను పరిశీలించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్, వేలిముద్ర నిపుణులను రప్పించి ఇళ్లలోని ఆధారాలను సేకరించారు. టూటౌన్ సీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుండగా, దుండగుల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా పరిశీలిస్తున్నారు. ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలను నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లను వినియోగించుకోవాలని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. ఇళ్లతో పాటు వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు అదనపు సిబ్బందిని కేటాయించడంతో నగర శివారు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రజలు ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకోవాలని పోలీసులు సూచించారు.

ong-9_ong-9.qxd 10/3/2026 11:13 PM Page 1



# ప్రజా హృదయాలను గెలుచుకున్న జననేత..

*- పార్టీ క్యాడర్‌కు ఆయన ఓ బరోసా*
*- అధినేత విశ్వాసాన్ని, ప్రజల నమ్మకాన్ని పొందిన చింతలపూడి*



**అద్దంకి, అక్టోబరు 3, ప్రభాతవార్త**

అధినేతకు విశ్వాసపాత్రుడుగా, ప్రజలకు సేవకుడుగా, కార్యకర్తలు, నేతలకు ఓ సైనికుడుగా ఏడాది కాలంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అద్దంకి నియోజకవర్గంలో ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయక కర్తగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది కాలం పూర్తి అయింది. వైద్యునిగా, రాజకీయ వేత్తగా, సామాజిక సేవకునిగా విభిన్న రంగాల్లో సేవలు అందిస్తూ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్తగా ఎదిగారు. ప్రజలకు మంచి చేసేందుకు ప్రతినిత్యం పరితపిస్తూ, ప్రజా సమస్యలపై ఎప్పకటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ అనతికాలంలోనే ప్రజల మనిషిగా మారిన అరుదైన నాయకుడు పరిచయం అక్కరలేని ప్రజల మనిషి డాక్టర్ ఆశోక్ కుమార్ చింతలపూడి. తనదైన కొత్త ఆలోచనలతో ఎప్పటికప్పుడు కార్యకర్తలకు మరింత చేరువలో, అనతికాలంలోనే రాజకీయాల్లో చెరగని ముద్ర వేసి, ప్రజల మనిషిగా ఎదిగిన నాయకుడు డాక్టర్ ఆశోక్ కుమార్, ఆయన అణుకువ, మంచితనం, ప్రజల పట్ల ఉండే విధేయత ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఏకకాలంలో వైద్యునిగా ప్రాణాలు కాపాడుతూ, రాజకీయ వేత్తగా ప్రజల గొంతుకై నిలదీస్తూ, సామాజిక సేవకునిగా అండగా నిలుస్తున్న ఆయన ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ప్రజలకు మరింత చేరువగా సేవ చేయాలన్న తండ్రి చింతలపూడి వెంకటేశ్వర్లు ఆశయ సాధన కోసం, తన సోదరులు చింతలపూడి శ్రీనివాస రావు, విజయకుమార్‌ల సహకారంతో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందించడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, అతి తక్కువ కాలంలోనే పల్నాడు ప్రాంతంలో నిస్వార్థ సేవకునిగా గుర్తింపు పొందారు. కుటుంబ నేపథ్యం, ప్రజా సేవపై ఉన్న మక్కువతో రాజకీయాల వైపు అడుగులు వేసిన డాక్టర్ ఆశోక్ కుమార్, 2024 ఎన్నికలకు ముందు పల్నాడు ప్రాంత రాజకీయ పరిస్థితులు, మిత్రుల సూచనల మేరకు నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ఓటమి పాలైనా నిరాశ చెందకుండా, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ముందుకు సాగారు. పార్టీకి కష్టకాలంలోనూ విధేయుడిగా నిలిచిన ఆశోక్ కుమార్ ప్రతిభను గుర్తించిన పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆయనకు వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించారు. అయితే అశోక్ కుమార్ అద్దంకి పార్టీ బాధ్యతలను చేపట్టేనాటికి పార్టీలో ఒక సూన్యత, ఆయోమయ పరిస్థితి కార్యకర్తలలో నెలకొని వున్నది. 2019 ఎన్నికల నాటి నుండి 2024 ఎన్నికల నాటికి అద్దంకి నియోజకవర్గంలో నాయకత్వాల మార్పు జరుగుతూ, ముగ్గురు వ్యక్తులు నాయకత్వం నిర్వహించారు. 2019లో పోటి చేసింది ఒకరు, అధికారాన్ని నిర్వహించింది ఒకరు, 2024 ఎన్నికలలో పోటి చేసింది మరొకరు, ఈ స్థితిలో పార్టీలో వర్గాలు, గ్రూపులుగా విభజించబడి, ఒకరికొకరికి సమన్వయ లేక, నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ అయోమయ స్థితిలో వుంది. అధికారం వున్న ఐదేళ్ళు పార్టీ క్యాడర్ నిర్లక్ష్యానికి గురై, తిరిగి ఎన్నికలలో అధికారం కోల్పోవడంతో పార్టీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరం. ఆ స్థితిలో బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ అలుపెరగని సైనికుడులా పార్టీ క్యాడర్‌ను సమాయత్త పరచి, రాజకీయ వేత్తగా, ప్రజా సేవకుడుగా, పేద ప్రజలకు వైద్యుడుగా, అద్దంకి నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. నియోజకవర్గంలో చోటు చేసుకున్న రెండు మూడు పరిణామాలపై పోరాటం చేసి, అధినేత వద్ద ప్రత్యేక గుర్తింపు పొందారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తనదైన శైలిలో ఎండగడుతూ, పార్టీలో చురుకైన పాత్ర పోషించి అతి తక్కువ కాలంలోనే జగనన్న దృష్టిని ఆకర్షించారు, ఆయనకు అత్యంత సన్నిహితులుగా మెప్పించారు. ఎవరికో అరుదుగా లభించే అదృష్టం డాక్టర్ ఆశోక్ కు వరించింది. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి, బలమైన నేతగా పేరున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్తగా వైఎస్‌జగన్ ఆయనను ప్రకటించడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా చర్చనీయాంశ మైంది. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఆయన, సుమారు పది నెలల కాలంలోనే తనదైన పనితీరుతో, వినయంతో,నిబద్ధతతో అద్దంకి ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. నేడు అధికార పార్టీకి సైతం రాజకీయంగా ఎదుర్కొంటూ సమర్థుడైన నాయకుడిగా అధినేత వద్ద గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ పరిస్థితులలో అదివారం నాటికి ఆయన నియోజకవర్గ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అవ్వడమే కాక, ఆయన పుట్టిన రోజు కావడం ఒక విశేషం. ఈ సందర్భంగానే సంతమాగులూరు మండలం, వెల్లలచెరువు గ్రామంలో మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ అవిష్కరణ కార్యక్రమాన్ని కూడ ఏర్పాటు చేశారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలతోపాటు అద్దంకి పట్టణంలో కూడ అశోక్ కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకొని, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.





# పేదలకు సొంతింటి కల సాకారం చేయడమే ప్రధమ కర్తవ్యం: ఎమ్మెల్యే దామచర్ల

- 193 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలు అందజేత

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు నగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఒంగోలు నియోజకవర్గానికి చెందిన 193 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. ముందుగా ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఒంగోలు నగర పరిధిలో 153 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల విలువైన గృహ నిర్మాణానికి మంజూరు పత్రాలు అందజేసినట్లు వివరించారు. అదేవిధంగా కొత్తపట్నం మండలంలో 40 గృహాల నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి రూ.2.89 లక్షల విలువైన మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంగోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు 523 గృహాల నిర్మాణానికి మొత్తం రూ.14.62 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేద కుటుంబాలు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇంటి పట్టా కలిగి ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే అర్హులైన వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందే దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరులు అందించే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. గృహ నిర్మాణానికి మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం దశలవారీగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఒంగోలు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగమూరు గ్రామ శివారు పొలాల్లో పేకాట స్థావరంపై శనివారం మధ్యాహ్నం ఆకస్మిక దాడి నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,550 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని సంబంధిత కేసు నమోదు నిమిత్తం సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే డయల్ 112కు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి సీఐ 9121102113 లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# ఒంగోలులో అలరించిన పౌరాణిక పద్య నాటకాల ప్రదర్శన

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రముఖ హార్మోనిస్ట్ కీ.శే. ఎస్కే సుభాని ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని సీ.వి.ఎన్. రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో సంతాప సభ, పౌరాణిక పద్య నాటకాల ప్రదర్శన నిర్వహించారు. అంగలకుర్తి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎస్కే సుభాని హార్మోనిస్ట్ కళాకారుడిగా వేలాది ప్రదర్శనలకు హార్మోనియం ద్వారా సంగీత సహకారం అందించారని, ఎంతోమంది శిష్యులను తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. రంగస్థల కళకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పౌరాణిక పద్య నాటకాల ప్రదర్శనలకు సంగీత కళాకారుల సహకారం ఎంతో కీలకమని, అలాంటి కళారూపాలను భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, వాకా సంజీవరెడ్డి, తంగేళ్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాభిమానులు, రంగస్థల కళాకారులు, ప్రేక్షకులు హాజరై ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.

# ఎంతసొమ్ము ఎక్కడికి వెళ్లింది..? ఎవరెవరు లబ్ధి పొందారు..? ప్రస్తుతం ఎవరి వద్ద ఎంత ఉంది..?

- కనిగిరిలో రెట్టింపు సొమ్ము వ్యవహారంపై పోలీసుల లోతైన దర్యాప్తు
- గత లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆరా.. రికవరీపై ప్రత్యేక దృష్టి

**కనిగిరి, అక్టోబర్3, ప్రభాతవార్త**

రెట్టింపు సొమ్ము ఆశ చూపిన వ్యవహారంలో రూ.40 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు గతంలో వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు దర్యాప్తును మరింత లోతుగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. అసలు ఎంత మొత్తం సేకరించారు? ఎవరెవరు సొమ్ము చెల్లించారు? గతంలో ఎవరెవరు రెట్టింపు మొత్తాన్ని పొందారు? ప్రస్తుతం ఆ నగదు ఎవరి వద్ద ఉంది? ఎంత మొత్తాన్ని రికవరీ చేయాల్సి ఉంది? అనే అంశాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. స్కాం వెలుగులోకి రాకముందు రెట్టింపు సొమ్ము పొందిన వారి జాబితాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. పాస్టర్ పురుషోత్తం, ఆయన కుమారుడు సుకుమార్‌ను విచారించి గతంలో లబ్ధి పొందిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. జాబితాలో ఉన్న కొందరి ఇళ్లకు వెళ్లి పోలీసులు స్వయంగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఎంత సొమ్ము చెల్లించారు? ఎంత తిరిగి పొందారు? ప్రస్తుతం ఆ మొత్తాన్ని ఏ విధంగా వినియోగించారు? అనే వివరాలను తెలుసుకుంటున్నట్లు తెలుస్తోంది.అయితే గతంలో రెట్టింపు సొమ్ము పొందిన వారిలో కొందరు తిరిగి డబ్బులు ఇవ్వడానికి ఇష్టపడటం లేదని సమాచారం. మరికొందరు తమకు రెట్టింపు మొత్తం వచ్చినప్పటికీ తిరిగి అదే సంస్థలో వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టినట్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి కొందరు రసీదులు చూపిస్తున్నట్లు సమాచారం. దీంతో అసలు నగదు ప్రవాహం ఏ విధంగా సాగింది? ఒకరి నుంచి మరొకరి వద్దకు ఎంత మొత్తం వెళ్లింది? అనే అంశాలను తేల్చేందుకు పోలీసులు మరింత లోతుగా వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు డబ్బులు రెట్టింపు అవుతాయనే ఆశతో పలువురు అప్పులు చేసి ఈ వ్యవహారంలో సొమ్ము పెట్టినట్లు సమాచారం. కొందరు వడ్డీకి అప్పులు తెచ్చి డబ్బులు చెల్లించగా, మరికొందరు బంగారు ఆభరణాలను కుదువ పెట్టి సొమ్ము సమకూర్చినట్లు తెలుస్తోంది. ఇంకొందరు వ్యవసాయ భూములను కుదువ పెట్టి అప్పులు తీసుకుని డబ్బులు పెట్టినట్లు సమాచారం. ప్రస్తుతం పెట్టిన సొమ్ము తిరిగి అందకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కనిగిరి సీఐ ఉప్పు శ్రీనివాసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తక్కువ సమయంలో డబ్బులు రెట్టింపు చేస్తామని, అధిక లాభాలు ఇస్తామని ఎవరైనా ఆశ చూపితే నమ్మి పెద్ద మొత్తంలో నగదు ఇవ్వవద్దని ఆయన సూచించినట్లు సమాచారం. అప్పులు చేసి, బంగారం కుదువ పెట్టి, ఆస్తులను తాకట్టు పెట్టి ఇలాంటి వ్యవహారాల్లో డబ్బులు పెట్టి నష్టపోవద్దని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అనుమానాస్పదంగా నగదు సేకరణ జరుగుతున్నా, అధిక లాభాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీఐ సూచించినట్లు సమాచారం. శనివారం పాస్టర్ పురుషోత్తం నివాసం వద్ద, సమీపంలోని చర్చి పరిసరాల్లో పోలీసులు పలుమార్లు ఆరా తీసినట్లు తెలుస్తోంది. డబ్బుల రికవరీకి సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. గత లబ్ధిదారుల వివరాలు, రసీదులు, నగదు లావాదేవీలను పరిశీలిస్తూ మొత్తం సొమ్ము ప్రవాహాన్ని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. రూ.40 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు సమాచారం నేపథ్యంలో ఈ వ్యవహారంలో అసలు సొమ్ము ఎం? ఎంతమందికి రెట్టింపు మొత్తాలు అందాయి? ప్రస్తుతం ఎంత నగదు ఎక్కడ ఉంది? ఎంత మొత్తాన్ని రికవరీ చేయాల్సి ఉంది? అనే అంశాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గత లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరిస్తుండటంతో ఈ వ్యవహారంలో నగదు ప్రవాహంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఈనెల 5న గుడిపాడులో జరిగే మండల స్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమానికి విధిగా మండల అధికారులు హాజరు కావాలి

**సంతనూతలపాడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమయ్యే మండల స్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమానికి విధిగా మండలంలోని అధికారులు పాల్గొనాలని తాహసీల్దార్ ఎస్.ఎల్.నారాయణరెడ్డి, ఎంపీడీవో డి.సురేష్ బాబులు శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఇద్దరు అధికారులు ఈ పీజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకానున్నట్టు వారు పేర్కొన్నారు. మండల స్థాయిలో కేవలం అధికారులే ఈ పీజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. సమయపాలన తప్పక పాటించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్టు వారు వెల్లడించారు. మండల స్థాయిలో ఆయా శాఖల సిబ్బంది కాకుండా అధికారులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తాహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేష్‌బాబు లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మండలంలో ప్రతి సోమవారం ఒక గ్రామంలో ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు జరుగుతున్నట్టు వారు తెలిపారు. విధిగా మండల స్థాయిలో అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు పేర్కొన్నారు.

# బ్రిడ్జి పూర్తయినా డైవర్షన్ రోడ్డులోనే రాకపోకలు..

*- ప్రమాదకరంగా మారిన రోడ్డు - అధ్వానంగా గోతులు మయంగా మారిన రహదారి*
*- భారీ గ్రానైట్ లారీల రాకపోకలతో దెబ్బతిన్న డైవర్షన్ రహదారి.. వాన పడితే చిత్తడి చిత్తడే*

**సంతనూతలపాడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



సంతనూతలపాడు సమీపంలోని ఒంగోలు- కర్నూలు రహదారి పెద్దగచ్చులు బ్రిడ్జి నిర్మాణం నేటికి పూర్తయి చాలా రోజులు గడిచినను ఇంకనూ ప్రమాదకరంగా దెబ్బతిన్న డైవర్షన్ రోడ్లో వాహనాలు రాకపోకలు ప్రమాదకరంగా మారినవి. భారీ గ్రానైట్ లారీల రాకపోకలు పెద్దఎత్తున సాగడంతో రహదారి తీవ్రంగా దెబ్బతిని గోతులమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం చాలా రోజుల క్రితమే పూర్తికాగా కాంట్రాక్టర్, ఆర్అండ్‌బి అధికారుల మధ్య వివాదాల మూలంగా ముగింపు లెవలింగ్ వర్కులు నిలిచిపోయినవి. దీంతో అద్వాన స్థితిలో ఉన్న డైవర్షన్ రోడ్ లోనే వాహనాలు కొనసాగుచున్నవి. రాత్రి వేళలో ఇది మరింత ప్రమాదకరంగా మారినవి. వాహనదారులు ఆర్.అండ్.బి శాఖను ఇదేమి కర్మ అంటూ దుయ్యపడుతున్నారు. డైవర్షన్ రోడ్డు అద్వాన స్థితిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాలు రాకపోకలు తీవ్ర ఇబ్బందిగా మారినవి. రాత్రి వేళల్లో



గోతులు స్పష్టంగా కనపడక వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారు.. పెద గచ్చుల బ్రిడ్జిలో మొదట రెండు రంధ్రములు పడినవి. చాలాకాలం వరకు వాహనాలు వన్ సైడ్ పయనించినవి. పలు పర్యాయాలు బ్రిడ్జి దుస్థితిపై పత్రికల్లో ప్రచురించడం ద్వారా చివరికి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే బ్రిడ్జి పూర్తయి నేటికీ ప్రారంభం కాకపోవడంతో ఇదేమి కర్మ అంటూ వాహనదారులు లబోదిబోమంటున్నారు. ఇకనైనా ఆర్అండ్‌బి శాఖ, ప్రజా ప్రతినిధులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ ముగింపు పనులను చేపట్టి బ్రిడ్జిని ప్రారంభించవలసిందిగా పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ముఖ మండపానికి విరాళం

**అద్దంకి, అక్టోబరు 3, ప్రభాతవార్త :**



సింగరకొండలో శ్రీ ప్రసన్నాంజనేయం స్వామి దేవస్థానంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానం వద్దకు వచ్చి స్వామివారి మొక్కులు తీర్చుకొని, పొంగళ్ళు పెట్టుకొని ,స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదములు భక్తులకి అందజేశారు. రాతి ముఖమండపం నిర్మాణానికి పువ్వాడ రామ నాగేంద్ర శ్రీనివాసరావు ధర్మపత్ని వసంత లక్ష్మి వారి కుటుంబ సభ్యులు, ముప్పలనాగ శ్రీనివాసరావువారు, నాగరామలింగేశ్వరరావు దేవస్థానమునకు 1,01,116 రూపాయలు దేవస్థానం పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు నూతి ప్రసాద్, ఏల్చూరి వెంకటనారాయణమ్మ గోపి, గొర్రె పాటి పద్మజ పాల్గొన్నారు. దాతలకు స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదములు శేష వస్త్రము చిత్రపటం అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.

# సింగరకొండలో గోవుల రక్షణకు మంత్రి చర్యలు

- 5లక్షలతో శాశ్వత షేడ్ నిర్మాణ పనులు ప్రారంభం

**అద్దంకి, అక్టోబరు 3, ప్రభాతవార్త :**



సింగరకొండ గోశాలలోని 150 గోవులకు ఎండ, వర్షాల నుంచి శాశ్వత రక్షణ కల్పించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన సొంత నిధులతో రూ.5 లక్షలు కేటాయించారు. గోశాలలో షెడ్డు అవసరాన్ని నిర్వాహకుడు గోనుగుంట్ల సుబ్బారావు మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇటీవల షెడ్డు నిర్మాణానికి అవసరమైన ఇనుప సామగ్రి, ఇతర నిర్మాణ వస్తువులను గోశాలకు తరలించారు. ఇందులో భాగంగా శనివారం షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై, సిమెంట్ స్తంభాల ఏర్పాటు సహా ఇతర ప్రాథమిక నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. షెడ్డు నిర్మాణం పూర్తయితే గోవులకు ఎండ, వర్షాల నుంచి శాశ్వత రక్షణ కలగనుంది. సమస్యను దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించినందుకు గోశాల నిర్వాహకుడు గోనుగుంట్ల సుబ్బారావు, గో ప్రేమికులు హర్షం వ్యక్తం చేసి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# 54 అడుగుల ఎత్తు విరాట్ ఆంజనేయస్వామి వారికి 1 అడుగుకు 60వేలు విరాళం

**గుడ్లూరు, అక్టోబర్3, ప్రభాతవార్త**



గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం లో భాగంగా 54 అడుగుల ఎత్తు విరాట్ ఆంజనేయ స్వామి వారి కి 1 అడుగు నిర్మాణం కోసం చెన్నై సుంకువారిసత్రంకు చెందిన సూర్యకుల గోత్రం శ్రీ భొమ్మిశెట్టి సురేష్, ధర్మపత్ని సుశీల, కుటుంబ సభ్యులు సౌమ్య, హర్ష వర్ధన్ గార్లు 60 వేలు విరాళం అందించారు. శనివారం మధ్యాహ్నం ఆలయ నిర్మాణ ప్రాంగణంలో స్వామి వారి సన్నిధిలో ఆ మొత్తం ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు కు ఫోన్ పే ద్వారా పంపడం జరిగింది. గతంలో సుంకువారి సత్రం లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం భక్తులనుంచి 95వేలు విరాళం సేకరించి అందించారు. తమ మొక్కు తీర్చాలని స్వామి వారికి శ్రీ రామ జయ రామ జయ జయ రామ అని పలుకుతూ 5 ప్రదక్షిణలు ఆలయం వద్ద చేసుకున్నారు. స్వామి అనుగ్రహం తో వారి మొక్కు తీరిందని స్వామి వారికి 1అడుగు నిర్మాణం కోసం శనివారం స్వామి వారి సన్నిధిలో ఆ మొత్తం ట్రస్ట్ అధ్యక్షులు హనుమంతరావు కు పంపారు. వారికి రసీదు అందజేసిన అనంతరం వారికి ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న పరివార దేవత సమేత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు

- పైప్‌లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులతో పాటు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు చేపడుతున్న పైప్‌లైన్ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం ప్రాంతంలో జరుగుతున్న పైప్‌లైన్ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే.. ఏర్పాటు చేస్తున్న నీటి కనెక్షన్లు, సరఫరా విధానం తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం ఒంగోలు ప్రధాన రహదారిలోని టుబాకో బోర్డు సమీపంలో ఉన్న నీటి పైప్‌లైన్ ఫిల్టరేషన్ ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి నీటి సరఫరా జరుగుతున్న విధానం, పైప్‌లైన్ సామర్థ్యం, ఫిల్టరేషన్ వ్యవస్థ, ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన తాగునీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే ఆగస్టు నాటికి ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు షేక్ ఫిరోజ్ అచ్చాల రవి, బి రామ సుబ్బారెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, రీటా ఫయాజ్, పాతూరు నాగ, గండికోట రమేష్, బుల్ల బాల బాబు, మోహన మురళి, అంజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

10:10.qxd 10/4/2026 12:23 AM Page 1



## సాసా ప్రోగ్రామ్‌లో గిద్దలూరు ఏరియా వైద్యశాలకు ప్రథమ స్థానం

**- కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా అవార్డు అందుకున్న సూపరింటెండెంట్ డాక్టర్ ఆదాం**



**గిద్దలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**
సాసా ప్రోగ్రామ్‌లో జిల్లాలో గిద్దలూరు ఏరియా వైద్యశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదాం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆసుపత్రి సేవలు, నిర్వహణలో మెరుగైన పనితీరుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్లు తెలిపారు.

## ఏ ఈ ఆర్ ప్రణాళికపై సమగ్ర ప్రతిపాదనలు

**- జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాల విస్తరణే లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**



**మార్కాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
అమరావతి ఎకనామిక్ రీజియన్ (ఏఈఆర్) ప్రణాళికలో భాగంగా మార్కాపురం జిల్లాకు సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సహజ వనరులు, భౌగోళిక పరిస్థితులు, వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమలు, పర్యాటక రంగాల్లో ఉన్న అవకాశాలను గుర్తించి దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఏఈఆర్ వర్క్‌షాప్‌లో కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో జిల్లాలోని అభివృద్ధి అవకాశాలు, భవిష్యత్ అవసరాలపై సమీక్షించారు. ప్రణాళిక ద్వారా జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రతిపాదనలురూపొందించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, రవాణా సౌకర్యాలు, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, తాగునీరు, పట్టణ–గ్రామీణ మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను సేకరించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతను గుర్తించి, దానికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికలో పొందుపరచాలని తెలిపారు. ప్రజల ప్రస్తుత అవసరాలతో పాటు రాబోయే సంవత్సరాల్లో ఏర్పడే అవకాశాలను పరిగణనలోకి తీసుకుని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా దీర్ఘకాలిక దృష్టితో ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌లో చేర్చడం ఒక వరమని, దీనికి అనుగుణంగా వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలతో ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్‌బాబు, ఉద్యాన శాఖ అధికారి రమేష్, సీఆర్‌డీఏ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**- 10లోపు ప్రభుత్వం స్పందించాలి**

**- లేదంటే జేఏసీ ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణ**



**మార్కాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
వీబీజీ రామ్‌జీ (ఉపాధి హామీ పథకం)లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీఓలు,సీడీ,సీఎల్ఆర్‌సీ, హెచ్‌ఆర్ మేనేజర్లు,డీబీటీ మేనేజర్లు, ప్లాంటేషన్ మేనేజర్లు, ఈసీలు, జేఈఎస్‌లు, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, బీఎఫ్‌టీలు తదితర అన్ని కేడర్ల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిబ్బంది వేతనాలు, భత్యాల పెంపుదలతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సంక్షేమ అంశాలపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సంబంధిత కమిటీలు చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి తమ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన ప్రకటన వెలువడలేదన్నారు.ఈ నెల 10వ తేదీలోపు ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారంపై ప్రకటన చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. లేని పక్షంలో ఉపాధి హామీ పథకంలోని అన్ని కేడర్ల ఉద్యోగ సంఘాలు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని ప్రతినిధులు తెలిపారు.

## 25 ఏళ్ల ప్రజాసేవకు గుర్తుగా అంగన్వాడీ ఉత్సవాలు

**- రాచర్ల సెక్టార్‌లో మూడు కేంద్రాల్లో ఘనంగా వేడుకలు**

**- సూపర్‌వైజర్ వసంతకుమారి**



**గిద్దలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 ఏళ్లపూర్తి చేసుకున్న సందర్భంగా,ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గిద్దలూరు ఐసీడీఎస్‌శాఖ ఆధ్వర్యంలో రాచర్ల సెక్టార్‌లో అంగన్వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు మూడు అంగన్వాడీ కేంద్రాల్లో ఒక్కో కేంద్రానికి మూడు రోజుల చొప్పున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ వసంతకుమారి తెలిపారు. ఒద్దులవాగుపల్లి కేంద్రంలో కార్యకర్త వరలక్ష్మి మ్మ, గుడిమెట్ట కొత్తపల్లి కేంద్రంలో కార్యకర్త లలితమ్మ, రామాపురం కేంద్రంలో కార్యకర్త గోవిందమ్మ, సహాయకురాలు వెంకటసుబ్బమ్మ ఆధ్వర్యంలోఉత్సవాలు నిర్వహించారు.చిన్నారులు,తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కనిగిరి గిరిజన పాఠశాలలో వేతనాలు వెంటనే ఇవ్వాలి

**- ఏపీటీఎఫ్ డిమాండ్**



**కనిగిరి, అక్టోబర్3, ప్రభాతవార్త**
కనిగిరి గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీటీఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. శుక్రవారం ఏపీటీఎఫ్ నాయకులు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు అందకపోవడంతో కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఇంటి అద్దెలు, రుణాల చెల్లింపులు తదితర ఖర్చులు నిర్వహించుకోవడంలో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయ సిబ్బందిని నియమించాలని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాల నిర్వహణ సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్‌కుమార్, కనిగిరి ప్రధాన కార్యదర్శి ఏ.హజరత్‌రెడ్డి,నాయకులుతోటశ్రీనివాసులు,జె.ఎస్.ఆనందబాబు,షేక్ హుస్సేన్,కే.భాస్కర్ నారాయణ రెడ్డి, పి.సాయికృష్ణ, ఇండ్ల ప్రసాద్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మోట్రావులపాడులో పోషణ మాసం



**పామూరు, అక్టోబర్3, ప్రభాతవార్త**
పామూరు మండలం మోట్రావులపాడు అంగన్వాడి కేంద్రము నందు 9వ జాతీయ పోషణ మాసం మన అంగన్వాడిమన బాధ్యతలో భాగంగా “అంగన్వాడీ ఉత్సవం“ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్. పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత కేంద్రంలో పోషక పదార్థాలతో “లోగో“ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పోషణ, సంరక్షణ మరియు చిన్నారుల ప్రాథమిక విద్యాభివృద్ధికి సంబంధించిన సమాజ ఆధారిత కార్యక్రమాలకు కేంద్రబిందువుగా చేయడం, పోషణ పై సమిష్టి బాధ్యత మరియు జవాబు దారీతనం పెంపొందించడం ముఖ్య లక్ష్యమన్నారు. .ఎస్ ఎన్ పి మెనూ బోర్డులను ప్రదర్శన, ఈసీసీఈ విద్యా బోధన గృహ సందర్శన, మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత, అభివృద్ధి ఆలస్యం అనుమానిత పిల్లల గుర్తింపు రెఫరల్ గురించి , పీఎంఎం వై పథకం నమోదు, లబ్ధిదారులు గురించి ,ఏ ఐ స్క్రీనింగ్ మరియు స్టిములేషన్, ఏఎంసి కమిటీల బాధ్యతలు గురించి అవగాహన కలిగించిరి. తదుపరి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించి అనంతరం పోషకాహార ప్రాముఖ్యతపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించిరి. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కె.సుబ్బులక్ష్మి, పి. బసవమ్మ హెల్పర్ ఎ.రత్తమ్మ గ్రామమలో గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు , పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాట్లు

**- పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**



**మార్కాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
జిల్లాలో 2026లో నిర్వహించనున్న రెండో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. మార్కాపురం కలెక్టరేట్‌లో శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహక చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి అక్కడ తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను సిద్ధం చేసి, వారికి అవసరమైన శిక్షణను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సామగ్రి, రికార్డులు, సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డీఆర్వో శ్రీదేవి, డీపీఓ ఫణీంద్ర కుమార్, డీఎల్‌డీఓ సుజాత, మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కనపర్తిలో ఎవరి గోల వారిది..!

**- ఎన్నికలు వద్దు.. పెత్తనం కావాలి**

**- రచ్చ.. రచ్చ ఆదిపత్యం**









**నాగులుప్పలపాడు, అక్టోబర్3, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలోని కనపర్తి పంచాయతీ పరిధిలో సువిశాలమైన సముద్ర తీర ప్రాంతం కలదు తీర ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో వందలాది ఎకరాలు ఉప్పు భూములు కలవు మడ అటవీ ప్రాంతము సుందరయానంగా ఉంటుంది. పంచాయతీ పరిధిలో మొత్తం 16 పల్లెలు కలవు, సుమారు 12 కిలోమీటర్ల తీర ప్రాంతం కలదు. ఎంతో అభివృద్ధి చెందాల్సిన కనపర్తి ఒకప్పుడు కనకాపురి పట్టణంగా గరిజినట్టు అక్కడ ఆడవాళ్లు తెలుపుతాయి శిథిలావస్థలో ఉన్న శివాలయాలు బౌద్ధ విగ్రహాలు టంగుటూరు ప్రకాశం పంతులు పేరుతో మ్యూజియం ఏర్పాటు చేసి ఆ మ్యూజియంలో విలువైన కళాఖండాలను భద్రపరిచారు. పంచాయతీ ఏర్పడనాటి నుండి ఒకటి రెండు సార్లు సాఫీగా ఎన్నికలు జరిగాయి. గడిచిన 15 సంవత్సరాలలో ఆ పంచాయతీలో ఎన్నికలు జరగలేదు.

### పార్టీలు ఏదైనా ఎవరి గోల వారిది :

అధికారంలో ఉన్న పార్టీ వైపు అందరూ ఉన్నట్లే ఉండి పంచాయతీ ఎన్నికల నాటికి ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదు చేసుకుంటూ ఎన్నికల సమయానికి కోర్టును ఆశ్రయించి ఎన్నికలు నిలుపుదల చేయటం కనపర్తి గ్రామ ప్రజలకు ఆనవాయితీగా మారింది. ఎన్నికలు నిషేదించడమా నిలుపుదల చేయటమా అన్న సందిగ్ధంలో అధికారులు ఉండటం విశేషం. గడిచిన రెండు కాలాలు పంచాయతీ ఎన్నికలు నిలుపుదల చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించటం ఎన్నికలు నిలుపుదల చేయాలని కోర్టు ఆదేశంతో ఎన్నికల ఆగిపోయాయి.

### పెత్తనం కావాలి :

కనపర్తి పంచాయతీలో 16 పల్లెలు ఉండటంతో ఎవరికి వారే అధికార పార్టీ లో పెత్తనం కోసం పైరవీలు సాగించడం తప్ప గ్రామ అభివృద్ధి వైపు చూసిన దాఖలాలు లేవు అని చెప్పాలి. కనకాపురి పట్టణంగా విడుదలైన గ్రామము నేడు కనపర్తిగా రూపాంతరం చెంది అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది. అందుకు కారణం ఆ గ్రామంలో పెత్తనం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నదానికి ఇదొక నిదర్శనం.

### రచ్చ.. రచ్చ :

కనపర్తి పంచాయతీలో మొత్తము నాలుగు వేలకు పైగా ఓట్లు కలవు. అందుకుగాను వైసీపీ ప్రభుత్వం రెండు సచివాలయాలు కేటాయించింది. గతంలో ఉన్న పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరి కనీసం పంచాయతీ భవనం కూడా లేకపోవడం విశేషం. ప్రభుత్వ కార్యాలయాలు లేని గ్రామం కనపర్తి అని చెప్పాలి. అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్న నాటి నేతలు అందరిని కలిపి అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని ప్రయత్నం చేసిన ఫలితం కనిపించడం లేదు.

### అపారమైన వనరులు :

విశాలమైన సముద్ర తీరప్రాంతం ఒకవైపు, రొయ్యల చెరువులు మరోవైపు, రైల్వే ట్రాక్ 216 జాతీయ రహదారి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక వనరులు గ్రామానికి అనుకూలంగా ఉన్న గ్రామాభివృద్ధిలో ముందుకు వచ్చిన దాఖలాలు తక్కువనే చెప్పాలి. సొంత లాభం కొంత మానుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇస్తే ఆ ప్రాంతం అభివృద్ధితోపాటు గ్రామాభివృద్ధి కూడా చెందుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### అధికారులకు కాసులు వర్షం :

కనపర్తి పంచాయతీలో నేతలు తో పాటు కుల పెద్దల్లో ఐక్యత లేకపోవడంతో ఆ ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులకు కాసులు వర్షం కురిస్తేనే ఆ కాగితాల పైన సంతకాలు చేస్తామని ఒక అధికారి బాహాటంగానే చెప్పటం విశేషం. ప్రజా ప్రతినిధులు సిబ్బందిపై చర్యలు చేపట్టాల్సిన పోయి.. సపోర్ట్ చేసిన వారికున్న దారుల్లో వారు సిఫార్సులను క్యాన్సిల్ చేసే స్థాయిలో సిబ్బంది ఉన్నారంటే అక్కడ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

## మంచినీటి చెరువులో పడి మహిళ మృతి



**పుల్లలచెరువు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలోని మంచినీటి చెరువులో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన శనివారం వెలుగుచూసింది. కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన కళ్లెం శివ పార్వతి (23) శనివారం చెరువులో మృతదేహంగా కనిపించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివపార్వతి స్వస్థలం పల్నాడు జిల్లా దుర్గి పట్టణం. కొంతకాలంగా ముటుకుల గ్రామంలో గుడారాలు ఏర్పాటు చేసుకుని కుటుంబంతో కలిసి సంచార జీవనం సాగిస్తున్నారు. శనివారం కుటుంబంలో చోటుచేసుకున్న కలహాల నేపథ్యంలో ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఆమె ఆచూకీ కోసం గాలించగా శనివారం ముటుకులలోని మంచినీటి చెరువులో మృతదేహం కనిపించింది. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### అటవీ సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

**- విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనివాసరావు**



**రాచర్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**
అటవీ సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.శ్రీనివాసరావు అన్నారు. గుండ్లకమ్మ రేంజ్ ప్రాజెక్టు టైగర్ గిద్దలూరు వారి ఆధ్వర్యంలో శనివారం రంగనాయక స్వామి దేవస్థాన ప్రాంగణంలో వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. వన్యప్రాణుల సంరక్షణ వాటి సహజ ఆవాసాల పరిరక్షణ అటవీ పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాల్సిన అవసరం గురించి ఆయన ప్రజలకు అవగాహన కల్పించి వాటి సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఓ కె బాలరాజు, ఎఫ్ఆర్ఓ ఎం వీరస్వామి, ఆలయ ఈవో ఎం నాగయ్య, చైర్మన్ ఎస్ నరసింహులు, ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న

**హిందూ ధార్మిక పరిషత్ చైర్మన్ దాసరి శ్రీనివాసులు**





**రాచర్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని జె పి చెరువు సమీప అడవుల్లో వెలసి ఉన్న శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామివారిని హిందూ ధార్మిక పరిషత్ చైర్మన్ దాసరి శ్రీనివాసులు దర్శించుకున్నారు. అర్చకులు ఆయన చేత పూజలు చేయించి ప్రసాదాలు అందించారు. ఆలయ సిబ్బంది. పాలకమండలి ఆయనకు స్వాగతం పలికి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. గుండ్లబ్రహ్మేశ్వరం నుండి రంగస్వామి దేవస్థానం వరకు చేరుకొని గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాలు కలుపుతూ యాత్ర నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసి ఈనెల 11వ తేదీ ఆదివారం కార్యక్రమం ప్రారంభిద్దామని సిబ్బందికి సూచించారు. ఆలయ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన సిబ్బందికి తెలిపారు.

### రంగస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు :

మండలంలోని జె పి చెరువు సమీప అడవుల్లో వెలసి ఉన్న శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి క్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం అభిషేకం అనంతరం స్వామివారిని అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాట్లు చేయగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో నాగయ్య, చైర్మన్ నరసింహులు, ఆలయ సిబ్బంది, పాలకమండలి పాల్గొన్నారు.

### రాయవరపు చెన్నమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన దారపనేని, తిరివీధి




**పామూరు, అక్టోబర్3, ప్రభాతవార్త**
కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు రాయవరపు చెన్నమ్మ (80) మృతి చెందారు. శనివారం రాయవరపు చెన్నమ్మ భౌతికాయానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాయవరపు చెన్నమ్మకు కుమారులు మల్లికార్జున రావు,లక్ష్మణరావు, కుమార్తెలు లక్ష్మీరాజ్యం, కృష్ణవేణి, సరళ మరియు మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు. రాయవరపు చెన్నమ్మకు నివాళులు అర్పించిన వారిలో డాక్టర్ తిరివీధి చెన్న కృష్ణయ్య, తిరివీధి జనార్దన్ రావు, గోపాల్, తిరివీధి కేశవరావు, హాజరత్, తిరి వీధి చంద్రశేఖర్, వెంకటస్వామి, నూతంగి శ్రీనివాసులు, రామకృష్ణ, నూతంగి వెంకటనారాయణ, సత్యనారాయణ,తిరి వీధి శ్రీనివాసులు (నెల్లూరు) నూతంగి భాగ్యమ్మ, తిరి వీధి విజయమ్మ, దారపనేని చెన్నమ్మ, తిరివీధి రేవతి, రాయవరపు వారి కుటుంబ సభ్యులు, నూతంగి వారి కుటుంబ సభ్యులు, తిరి వీధి వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు రాయవరపు చెన్నమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## పామూరు మండలానికి రెండు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు



**పామూరు, అక్టోబర్3, ప్రభాతవార్త**
స్వచ్ఛత పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు గాను పామూరు మండలంలోని కంబాలదిన్నె ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలు పామూరు మేజర్ పంచాయతీలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన పారిశుధ్య నిర్వహణకు గాను 2026 స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డులు లభించాయి ఈ మేరకు గాంధీ జయంతి సందర్భంగా కలెక్టర్ విజయ సునీత జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతి మీద డాక్టర్ ఏడుకొండలతో పాటు డిప్యూటీ ఎంపీడీవో షేక్ హాజరత్ ఆలీలను ఘనంగా సన్మానించి మెమెంటోళ్లు ప్రధానం చేశారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ వైద్యాధికారిగా ఉంటూ ఆరోగ్య సమస్యలతో పాటు భవిష్యత్తులో అనారోగ్యాన్ని గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్లపై డాక్టర్ గద్దె ఏడుకొండలు ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం పట్ల ఆయనకి అవార్డు లభించింది పామూరు మేజర్ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ స్వచ్ఛ పదంపై నిరంతరం ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు పరిసరా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నందుకుగాను డిప్యూటీ ఎంపీడీవో షేక్ హాజరత్ అలీ ఈ అవార్డు అందుకున్నారు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు తమ బాధ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించినట్లు అయిందని వారిరువురు తెలిపారు.

### ఆధార్ కేంద్రం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలి - హాజరత్ ఆలి



**పామూరు, అక్టోబర్3, ప్రభాతవార్త**
సచివాలయాలద్వారా ప్రభుత్వం ప్రజలకు అందించిన సేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పామూరు డిప్యూటీ ఎంపీడీవో షేక్ హజ్రత్ అలీ సూచించారు శనివారం నాడు పామూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం సందర్శించి ఉద్యోగులకు పరిశోధన అందించారు అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సందర్శించారు ఆధార్ నిర్వాహకులైన ఫరూక్‌కి పలు సూచనలు సలహా అందించారు ప్రభుత్వం అందిస్తున్న పది క్షేమం ప్రజలకు చేరువు చేసేలా ప్రతి ఒక్క ఉద్యోగులు చేయాలని ఆలీ కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య పలువురు ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాతను ఆశీర్వదిస్తున్న పేద ప్రజలు





**పామూరు, అక్టోబర్3, ప్రభాతవార్త**
తన తల్లి రవణమ్మ చూపిన మార్గంలో పేద ప్రజల ఆకలి తీర్చేందుకు తనవంతు కృషిగా ప్రతి శనివారం పామూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు కోటి మందికి అన్నదానం చేయాలని సంకల్పం రెండు లక్షల మందికి ఉచిత వైద్యాన్నించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా కనిగిరి నియోజకవర్గంలోనిప్రతి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద రోగులను ఆదుకుంటున్న డాక్టర్ పొలిమేర మల్లికార్జునరెడ్డి పలువురు ప్రశంసిస్తున్నారు నిత్య ప్రజా సేవ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు భగవంతుడు అన్ని విధాలుగా సంకల్పించాడని దానినీ సార్ధకతం చేసుకునేందుకు ప్రజాసేవే పరమాదిగా ముందు సాగుతున్నట్లు పొలిమేర తెలిపారు చిన్నతనంలో తన అనుభవించిన కష్టాలు ఏ ఒక్క నిరుపేద అనుభవించకూడదని తన అన్న సంకల్పం మేరకు నిత్య ప్రజా సేవకే తన అంకితం అవుతానని డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు.

## గడ్డి కత్తిరించే యంత్రాలు పంపిణీ



**కొనకనమిట్ల, అక్టోబర్3, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు, గార్లదిన్నె, బచ్చలకూరపాడు గ్రామాలలో రైతులకు ఐదు గడ్డి కత్తిరించే యంత్రాలు 50 శాతం రాయితీపై శనివారం పంపిణీ చేసినట్లు గొట్లగట్టు పశువైద్యాధికారిణి వి.రాజ్యలక్ష్మి ,పెదారికట్ల పశువైద్యాధికారి కృష్ణమోహన్ తెలిపారు.ప్రభుత్వము పశుసంవర్ధక శాఖ ద్వారా ఈ గడ్డి కత్తిరించే యంత్రము 40,500 రూపాయలు అయితే 50 శాతంరాయితీతో రైతు వాటాగా 20,250 రూపాయలు మాత్రమే చెల్లించి ఈగడ్డి కత్తిరించు యంత్రం తీసుకొన వచ్చునన్నారు.
ఈ యంత్రం 3 హెచ్‌పి మోటారు మరియు మూడు బ్లేడులు కలిగి ఉండి ఇది ఉపయోగించటం వలన గడ్డి వృధా అనేది తగ్గుతుంది,ఎటువంటి వృధా లేకపోవడం వల్ల పాలదిగుబడి కూడా పెరుగుతుందన్నారు. ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం నందు సిబ్బంది వరలక్ష్మీ, రసూల్, వెంకటేశ్వర్లు, పశుపోషకులు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 10/3/2026 11:12 PM Page 1



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బీసీలే వెన్నుముక

*- బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడం తెలుగుదేశం పార్టీ డిఎన్ఏలోనే ఉంది*

*- దర్శి టిడిపి బీసీ నాయకులు*

**దర్శి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**




శనివారం దర్శి పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ బీసీ సోదరులు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బీసీ సోదరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 105, జీవో 1065 లను తీసుకువచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బీసీలలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఎన్నికలు జరగకూడదని బీసీలకు రిజర్వేషన్ దక్కకూడదని కుట్రతో గొడ్డలి పార్టీ నేతలు అడ్డుకున్నారు. 34శాతం నుంచి 24శాతానికి కి తగ్గించి 16,800 మంది బీసీల పొట్టకొట్టిన గొడ్డలి పార్టీ. ఈ కార్యక్రమం లో దర్శి, దొనకొండ, కురిచేడు మండలాల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య దర్శి ఏఎంసి వైస్ చైర్మన్ కోడిగ మస్తాన్ రావు, దర్శి మండల దర్శి మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకనబోయిన సత్యనారాయణ, కౌన్సిలర్ రామ్ గిరి, బత్తుల శ్రీనాథ్, బెల్లా శ్రీను, అంకాల వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీల 34శాతం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

- బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ సంకల్పమని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఒక ప్రకటలో ఆమె మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగేలా న్యాయపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ జీవోనెం.105, జీవో ఆర్‌టీ నెం.1065లను జారీ చేసిందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తాజాగా తీర్పు ఇచ్చిందని, ఈ నేపథ్యంలో బీసీలకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం కేవలం రిజర్వేషన్ల అంశం కాదని, అది సామాజిక న్యాయం, రాజకీయ సాధికారతకు సంబంధించిన అంశమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు.

## రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్న హెచ్‌ఎం వివి రామాంజనేయులు

**దొనకొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



స్వచ్ఛ ఆంధ్ర 2026 సంవత్సరానికి గాను జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి మరియు జిల్లా స్థాయిలో వివిధ రంగాలకు సంబంధించి అవార్డులు రాష్ట్ర ప్రభుత్వం ప్రధానం చేయుట జరిగినది. జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాలలో భాగంగా దొనకొండ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అవార్డు లభించినది. ఈ అవార్డు రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు మరియు ప్రకాశం జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ రాజబాబు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు శుక్రవారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మన పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు లభించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బత్తుల నాగమణి ప్రధానోపాధ్యాయులువి వి రామాంజనేయులును అభినందించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కొచ్చర్లకోట అంగనవాడి కేంద్రంలో పోషకాహార మాస ఉత్సవాలు

**దొనకొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని కొచర్లకోట సెక్టార్ కొచర్లకోట 2అంగన్వాడి సెంటర్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో పోషకాహారమాస ఉత్సవాలు మరియు అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీ మహిళలు, పాలు ఇచ్చి తల్లులు, పిల్లల గురించి పౌష్టికాహారం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత, ఆయా సరస్వతి, గర్భిణీ మహిళలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్లపాడు అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాస ఉత్సవాలు

**దొనకొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని ఆరేళ్లపాడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాస ఉత్సవాలు శనివారం జరిగినది. ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్త నాగమణి మాట్లాడుతూ స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాల వినియోగంపై గర్భిణీ మహిళలకు, బాలింతలకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా జయమ్మ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెమిడిదపాడు గ్రామంలో ముగిసిన టీటీడీ కార్యక్రమాలు

**గుడ్లూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. స్థానిక శ్రీ రామాలయంలో భజన, సత్సంగం, ధార్మిక ఉపన్యాసం, కుంకుమార్చన శనివారం శ్రీ రామ నామ జపం తో చేసిన పొంగలి స్వామి వారి కి నివేదన తో కార్యక్రమం ముగిసింది. టీటీడీ ప్రోగ్రామ్ నిర్వహణ అధికారి రామకృష్ణ, ఉలవపాడు కు చెందిన శ్రీ అమృతలూరి సత్యనారాయణ, పాలూరు గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి, శివరామయ్య, ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు కారసాల శ్రీనివాసులు వర్ధినేని తిరుమలరావు, రంగమ్మ,మంజుల,జయమ్మ, సరోజనమ్మ, నిర్మల,స్వప్న, నాగయ్య, జక్కంపూడి శ్రీనివాసులు, బాలేశ్వరరావు, జ్యోతి, భారతి, కామేశ్వరి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# బాలారిష్టంలో వేటపాలెం హెల్త్ క్లినిక్

**వేటపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

వేటపాలెం గ్రామం నాయునిపల్లి కుందేరు పోరంబోకులోని డంపింగ్ యార్డ్ నందు నిర్మిస్తున్న హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులకు బాల అరిష్టం సోకిందని స్థానికులు చెబుతున్నారు. మురుగు నీరు పారే కాలువ ప్రాంతంలో 36 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న ఈ క్లినిక్ రోగులకు ఎంతవరకు ఆరోగ్యకరమైన పరిసరాలను ఇస్తుంది అనేది సందేహాత్మకంగా మారిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**అసలేం జరిగింది..**

వేటపాలెం మండలం వేటపాలెం గ్రామంలోని నాయునిపల్లి శివారు కుందేరులోని వినాయకుడి గుడి ఎదురుగా వేటపాలెం గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి 36 లక్షల ప్రభుత్వ నిధులతో మొదటిగా నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే కొందరు బడా బాబులు మండల తహసిల్దార్ వద్దకు వెళ్లి సదరు స్థలము నందు హెల్త్ క్లినిక్ నిర్మాణం వద్దని, వారి సొంత కట్టడాలకు ఆ స్థలం అవసరం పడుతుందని, కావున సదరు హెల్త్ క్లినిక్ మరొక చోటకు బదిలీ చేయవలెనని హుకుం జారీ చేసినట్లు సమాచారం.

**ప్రారంభించిన క్లినిక్ పనులు ఆపి మరోచోటికి తరలింపు..**

బడా బాబులు కోరినదే తరవుగా కుందేరు లోని వినాయకుడి గుడి ముందు ప్రారంభించిన హెల్త్ క్లినిక్ పనులు అర్ధాంతరంగా ఆగిపోయి వేటపాలెం డంపింగ్ యార్డ్ లోని స్థలంలో క్లినిక్ నిర్మాణ పనులు ప్రారంభించారు. వేటపాలెం గ్రామం లోని డ్రైనేజ్ మురుగునీరు అంతా వచ్చి చేరే కుందేరు పోరంబోకులో అది కూడా గ్రామంలోని చెత్తను సమీకరించి కుప్పగా పోస్తున్న డంపింగ్ యార్డ్ లో హెల్త్ క్లినిక్ నిర్మాణం హాస్యాస్పదంగా ఉందని, నిత్యం కుళ్ళు కంపుతో, దోమలతో, వర్షాకాలంలో డ్రైనేజ్ మురుగునీళ్ళతో నిండి ఉండే కుందేరు లో క్లినిక్ నిర్మాణం రోగులకు ఎంతవరకు ఆరోగ్య భద్రతను ఇస్తుంది అనేది ప్రశ్నార్థకంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. మురుగు కాలువ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడం వల్ల వర్షాకాలంలో మురుగునీరు లేచిపోయి దోమల వృద్ధి చెందడం పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు.

**క్లినిక్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు..**

36 లక్షల ప్రభుత్వ నిధులతో డంపింగ్ యార్డ్ నందు ప్రారంభించిన హెల్త్ క్లినిక్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించుట లేదని ప్రజలు వా పోతున్నారు. బేస్మెంట్ నిర్మాణంలో కుందేరులోని చెత్తను, వ్యర్థాలను వేసి పైన నామమాత్రంగా ఇసుకను పోసి మసి పోసి మారేడు కాయ చందంలో నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయంలో పర్యవేక్షణ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో కుందేరులో మురుగునీళ్లు నిలిచే సమయంలో వ్యర్థాల పునాదుల పై కట్టిన ఈ భవనం ఎంతవరకు నిలుస్తుందని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.పరిశుభ్రమైన వాతావరణంలో రోగులకు అందుబాటులో ఉండవలసిన హెల్త్ క్లినిక్ డంపింగ్ యార్డ్ లో నిర్మిస్తుండడంతో స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. క్లినిక్ నిర్మాణంలో చోటు చేసుకున్న నాటికియపరిణామాలు ప్రజలను ఆందోళనలోకి నెట్టి వేస్తున్నాయని తెలిపారు. హెల్త్ క్లినిక్ నిర్మాణంలో చోటు చేసుకుంటున్న అవకతవకలకు, నాణ్యతా ప్రమాణాలకు ప్రభుత్వ అధికారులే సమాధానం చెప్పవలసి ఉంటుందని ప్రజలు అభిప్రాయ





పడుతున్నారు. ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్లినిక్ నిర్మాణం డంపింగ్ యార్డ్‌లో ఎంతవరకు సమంజసమో పరిశీలించి, నిర్మాణ పనుల్లో జరుగుతున్న అవకతవకలను క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి యదార్థాలను వెలికి తీసి ప్రజారోగ్యంపై దృష్టి కేంద్రీకరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు వెల్లలచెరువు గ్రామంలో వైయస్సార్ విగ్రహావిష్కరణ

**సంతమాగులూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం లోని వెల్లలచెరువు గ్రామంలో ఈనెల నాలుగవ తేదీ ఆదివారం స్వర్గీయ డా. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి ఇన్చార్జి చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి, ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి,ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,అద్దంకి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వై.వి.భద్రారెడ్డి హాజరు కానున్నారన్నారు. అలాగే ప్రకాశం జిల్లాలోని ప్రతి నియోజకవర్గ సమన్వయకర్త, నరసరావుపేట మరియు వినుకొండ సమన్వయకర్తలు, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాలరెడ్డి గారు, నందిగం సురేష్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కాబట్టి అద్దంకి నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త, ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇన్చార్జి చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు .

## రాష్ట్రస్థాయి సీబ్యాట్‌లో బాలభారతి విద్యార్థుల సత్తా..

- రెండో ర్యాంకుతో పట్టపు విజయసాయి..

మూడో ర్యాంకులు సాధించిన సజ్జ పన్విత్ సాయి, చల్లా మణికంఠ

**సంతమాగులూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**







రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సీబ్యాట్ (ఆచార్య చాణక్య ఆప్టిట్యూడ్ టెస్ట్) పోటీ పరీక్షలో మండలం లోని పుట్టవారిపాలెం సమీపంలో వున్న మన బాలభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 18న నిర్వహించిన ఈ పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా 400కు పైగా పాఠశాలలకు చెందిన సుమారు 20 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు బాలభారతి పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న పుట్టపు విజయసాయి సాధించగా, ఐదో తరగతి విద్యార్థి సజ్జ పన్విత్ సాయి, తొమ్మిదో తరగతి విద్యార్థి చల్ల మణికంఠ మూడో ర్యాంకులు సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించి పాఠశాలతో పాటు సంతమాగులూరు మండలం పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.ప్రపంచస్థాయి విద్యకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నాం డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వివిధ కోణాల్లో నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహిస్తూ, ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో బోధన అందిస్తున్నామని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులోకి తీసుకువచ్చి, ఆధునిక సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు 2027 ఏప్రిల్ 11న రాష్ట్రస్థాయిలో ప్రముఖుల సమక్షంలో ప్రతిభా అవార్డులు, సన్మానాలు నిర్వహించనున్నట్లు అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన పట్టపు విజయసాయి, సజ్జా పన్విత్ సాయి, చల్ల మణికంఠలను అకడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి, కరస్పాండెంట్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లు, ఏవో దుగ్గెంపూడి పవన్‌కుమార్, ఉపాధ్యాయ బృందం ఆయా విద్యార్థుల గ్రామస్తులు అభినందించారు.

## పత్తి రైతులకు శిక్షణ కార్యక్రమం

**బల్లికురవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని కొనిదేన గ్రామంలో శనివారం పత్తి రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ 2026-27 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు, ఏఫ్రాయం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి దిగుబడి నాణ్యతను పెంచేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి ఆమోదం తెలిపాయి అన్నారు. 2031 వరకు ఈ పథకం అమలులో కొనసాగుతుందన్నారు. పత్తి దిగుబడిని హెక్టర్కు 440 కేజీల నుండి, 755 కేజీల వరకు పెంచడం, నాణ్యమైన విత్తనాలు అందించి రైతుల ఆదాయాన్ని ద్విగుణీకృతం చేయటం ప్రధాన లక్ష్యమన్నారు. శాస్త్రీయ పద్ధతుల అవలంబించడం, చీడపీడలను తట్టుకునే విత్తనాలను అందజేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాల వినియోగం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ప్రధానంగా పత్తి సాగు చేపట్టే జిల్లాలలో రైతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. పత్తి పంటలో వ్యాపించే పురుగు నివారణ కోసం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు వివరించారు. ఈకేవై సీని అన్నదాతలంతా పూర్తి చేయాలన్నారు. పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ మోలాలి, వి ఏ, ఏ నాగయ్య రైతులు పాల్గొన్నారు.

## షెడ్డు మిత్రాలకు శిక్షణ కార్యక్రమం

**బల్లికురవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త**




మండలంలోని నక్క బొక్కలపాడులో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నందు ఎక్స్ పోజర్ విజిట్ కు సంబంధించి శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రీన్ అంబాసిడర్స్, షెడ్డు మిత్రాలకు పొడి చెత్త, తడి చెత్త, వర్మీ కంపోస్ట్ తయారీ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కుసుమకుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుమతి, పంచాయతీ కార్యదర్శులు సుబ్రమణ్యం, మీరావాలి సిబ్బంది ఉన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన విద్య కమిటీలు

**ఉలవపాడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యా కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. 63 ప్రభుత్వ పాఠశాలలకు గాను 61 పాఠశాలల్లో ఈనెల 1వ తేదీ ఎన్నికలు జరిగాయి. ఉలవపాడు, రామాయపట్నం ఉన్నత పాఠశాలలో కోరం లేక నిలిచిపోయాయి.వాటికి శనివారం ఎన్నికలు జరపగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మండలంలో నూరు శాతం విద్యా కమిటీలు పూర్తయినట్టు ఎంఈఓ రమణయ్య తెలిపారు.

## మాలకొండ ఆదాయం రూ.7,23,228

**వలేటివారిపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామికి శనివారం భక్తుల ద్వారా రూ. 7,23,228,ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ పి.శ్రీనువాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరానికి రూ.7,900,కుంకుమార్చన రూ.24,400, తలనీలాలకు రూ.31,650,వాహనాలపూజలకు రూ. 3020, ప్రత్యేక దర్శనాలకు రూ.2,53,600, స్థలపురాణం పుస్తకాల అమ్మకాలకు రూ.140,రూము అద్దెలకు రూ. 25,630, కవర్లకు రూ. 7,725,లడ్డు ప్రసాదానికి రూ. 2,17,515,అన్నదానానికి 1,31,184,. భక్తులు ద్వారా వివిధ రూపాల్లో వచ్చిన ఆదాయం.రూ7,23,228వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలపై అవగాహన కల్పించాలి

**వలేటివారిపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



కందుకూరు ప్రాజెక్టు వలేటివరపాలెం మండలంలో సిడిపిఓ కే.ఉషారాణి అదేశాల మేరకు శాఖవరం అంగన్వాడీ కేంద్రంలో తొమ్మిదవ జాతీయ పోషణ మహోత్సవం కార్యక్రమం శనివారం ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ షేక్ రూబీన మాట్లాడుతూ ప్రతిరోజు తాజా వేడి భోజనం తీసుకోవాలి అనీ పిల్లలకు కూడా అలాంటి ఆహారం పెట్టాలి అనీ అలాగే చిరుధన్యలు, తాజా ఆకుకూరలు, కూరగాయలు గురించి వాటి గురించి అవగాహనా కల్పించారు, మొదటి 1000 రోజులో పోషణ గురించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. స్థానికంగా దొరికే మునగాకు, తోటకూర వాటిలో ఉండే పోషకాలు గురించి వివరించడం జరిగింది మరిముఖ్యంగా సాల్ట్, ఆయిల్, షుగర్ వాటి వల్ల వచ్చే నష్టాలు గురించి వివరించటం జరిగినదిఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మమత, రంగమ్మ, పద్మావతి, స్కూల్ టీచర్ మమత, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జింక్ ఫుడ్ వద్దు..ఇంటి ఫుడ్ ముద్దు

**వలేటివారిపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం టు సెక్టార్‌లో సిడిపిఓ కే.ఉషారాణి ఆదేశాల మేరకు జడ్డు ఉప్పులపాడు అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ కే. సునీత ఆధ్వర్యంలో తొమ్మిదవ జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలు శనివారం నిర్వహించారు.అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయరేఖ, ఏఎన్ఎం పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరేఖ మాట్లాడుతూ పోషకాహారం గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా తీసుకొని ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. చిన్నారులకు జంక్ ఫుడ్ పెట్టవద్దని ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఆకుకూరలు కూరగాయలు పండ్లు పప్పు దినుసులు గుడ్లు, పాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను న్నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలన్నారు. గర్భవతులు వైద్యుల సూచనల మేరకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ కాల్షియం వంటి అవసరమైన పోషకాలను తీసుకోవాలని తెలియజేశారు. సూపర్వైజర్ కే.సునీత మాట్లాడుతూ చిన్నారులు ఎదుగుదలలో తొలి ఆరు సంవత్సరాలు ఎంతో కీలకమని ఈ వయసులో పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారి ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం బాలామృతం తదితర సేవలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల బరువు,ఎత్తు ఎదుగుదలను అంగన్వాడి సిబ్బంది క్రమం తప్పకుండా పరిశీలించి తల్లిదండ్రులకు అవసరమైన సూచనలను అందించాలని పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లులకు పోషకాహారం ఆరోగ్య పరిరక్షణ పరిశుభ్రత చిన్నారుల సంరక్షణ పి.ఎం ఎం.వి.వై పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌హెచ్‌పి సురేఖ, ఆశ ఆదిలక్ష్మీ, అంగన్వాడి వర్కర్ జయలక్ష్మీ, హెల్పర్ కృష్ణవేణి, గ్రామస్తులు తల్లిదండ్రులు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బలిజపాలెంలో జాతీయపోషణ మహోత్సవ కార్యక్రమం

**కందుకూరు రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



కందుకూరు ప్రాజెక్టు 2 సెక్టార్ పరిధిలోని బలిజపాలెం అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ కే. ఉషారాణి ఆదేశాల మేరకు పోషణ మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎల్. లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే పోషణ మహోత్స్నవ లో భాగం గా ఈ సంవత్సరం కూడా తొమ్మిదవ పోషణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఎల్‌కేజీ, యూకేజీ స్థాయిలో విద్యాబోధన అందించి, పిల్లలను ప్రథమ తరగతిలో చేరేందుకు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం అంగన్వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు ప్రతిరోజూ మధ్యాహ్నం తాజా వేడి భోజనం అందిస్తున్నామని, వారంలో రెండు రోజులు ఎగ్ ఫ్రైడ్ రైస్‌తో పాటు ప్రతిరోజూ గుడ్డు, పాలు అందిస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రధానమంత్రి మాతృ వందన యోజనపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎల్. లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్త టీ. సౌభాగ్యలక్ష్మీ, ఆయా ఎం. కృష్ణవేణి, తల్లిదండ్రులు బాలింతలు గర్భిణీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.